# శ్రీ వేదభారతి (రిజిష్టర్డ్-1994)

(వేదశాస్త్రాల పరిరక్షణకు, సంస్కృత ప్రచారానికి అంకితమైన ధార్మికసంస్థ)

**కార్యాలయం** : "హెచ్" బ్లాక్-34, మధురానగర్, హైదరాబాద్-500 038. దూరవాణి-98494 59316.

(Website : www.shrivedabharathi.in; E-mail : shrivedabharathi@gmail.com


## శ్రీ వేదభారతి

## 20 సంవత్సరాల మహా ప్రస్థానం (1994 నుండి 2014 వరకు)

I. **శ్రీ వేదభారతి ఆవిర్భవించి 20 సం॥రాలు అయిన శుభసందర్భంగా శ్రీ వేదభారతి బంధువులందరికీ శుభాకాంక్షలు !!!**

శ్రీ పరమేశ్వరుని సంకల్పంతో, సద్గురువుల కటాక్షంతో, మీవంటి పోషకుల ఆదరాభిమానాలతో "శ్రీ వేదభారతి" ఆవిర్భవించి, గడచిన 20 సంవత్సరాలుగా విజయవంతంగా పురోగమించిందని సంతోషపూర్వకముగా మనవి చేసుకుంటున్నాము. ఇన్నాళ్ళుగా మీరు అందించిన అనేకరకాల సహాయాలు, ముఖ్యంగా నిండు మనసుతో కూడిన ఆర్థిక సహకారము మూలంగానే ఇది సాధ్యం అయ్యింది అని హృదయపూర్వకంగా విశ్వసిస్తూ, మీ అందరికి పేరుపేరునా ధన్యవాదాలను తెలుపుకుంటున్నాము.

II. **ఇంతవరకు సాధించిన కొన్ని ఘన విజయాలు**

1. గత 20 సంవత్సరాలలో శ్రీ వేదభారతి అనేక అంశాలలో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, ప్రతిభను చాటుకొని, రాష్ట్రపతులు, ప్రధానమంత్రి మొదలైన ప్రముఖుల మన్ననలను పొందగల్గినది. ఆ ఘన విజయాలలో కొన్నింటిని క్రింద పేర్కొనడం జరిగింది. మిగిలిన వివరాలను శ్రీ వేదభారతి వెబ్‌సైట్ ద్వారా గమనించగలరు.

2. **వేదపరిరక్షణ :** ఇప్పటివరకు సుమారు 900 గంటల స్టూడియో రికార్డింగ్ ద్వారా వేదమాతకు చెందిన కొన్ని అపూర్వ పఠన పద్ధతులను సి.డి. / డి.వి.డి. రూపంలో సాకారంగా పొందగలిగే అదృష్టం లభించింది.

3. **వేదగణిత ప్రచారం :** పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులకు, యువతకు ప్రత్యక్షంగా ఉపయోగించే "వేదగణితం", "వేదవిజ్ఞానం" వంటి అనేక విషయాలను వందలాది ఎపిసోడ్స్ రూపంలో టి.వి. ఛానళ్ళ ద్వారా, పుస్తకాల ద్వారా, డి.వి.డి.ల ద్వారా లక్షలాదిమందికి అందించడం జరిగింది. ప్రభుత్వం నుండి **"బంగారు నంది"** పురస్కారం లభించింది.

4. **బ్రెయిలీ లిపిలో వేదగణితం :** పోటీ పరీక్షలలో పాల్గొనుటకు ఉత్సాహము ఉన్ననూ, కంటిచూపులోపము కారణంగా గణితమును నేర్చుకొనుటకు కష్టపడుచున్న **అంధ విద్యార్థులకు,** యువతకు సహాయకారిగా ఉండుటకు, శ్రీ వేదభారతి **సామాజిక బాధ్యతను కారుణ్యదృష్టితో స్వీకరించి, ప్రపంచంలో మొట్టమొదటిసారిగా, వేదగణితమును బ్రెయిలీ లిపిలో ముద్రించినదని తెలుపుటకు సంతోషిస్తున్నాము.**

III. **ప్రస్తుత లక్ష్యాలు - మీ సహకారం**

1. **అతి అరుదైన వేద పఠన పద్ధతుల పరిరక్షణ :** ఋగ్వేదానికి చెందిన శిఖాపాఠం, దండపాఠం మొదలైన అతి అరుదైన వేద పఠన రికార్డింగు కార్యక్రమాలు పురోగతిలో ఉన్నాయి. వీటికి సుమారు 2500 స్టూడియో గంటలు పట్టవచ్చునని అంచనా. ఒక గంట రికార్డింగుకు, స్టూడియో అద్దె, మరియు ఎడిటింగు ఖర్చుల నిమిత్తం (పండితుల సంభావన, ఆఫీసు ఖర్చులు మొదలైనవి కాకుండగా) సగటున రూ. 500/-లు ప్రస్తుతం అవుతోంది.

**"వేదో రక్షతి రక్షితః" (వేదాన్ని రక్షిస్తే ఆ వేదమే మనలను రక్షిస్తుంది) అనే వచనాన్ని గుర్తుచేసుకుంటూ, వేదమాతను పరిరక్షించుకొనే ఈ పవిత్ర కార్యక్రమంలో కనీసం 4 గంటల రికార్డింగుకు అగు ఖర్చును (రూ॥ 2000/-లు) లేక అంతకంటే ఎక్కువ గంటల రికార్డింగుకు అగు ఖర్చును మీ ఇచ్ఛను అనుసరించి విరాళముగా అందించ ప్రార్థన.**

(P.T.O.)

2. **చిన్ని పుస్తకాల ముద్రణ :** ధర్మ ప్రచారం కొరకు శ్రీ వేదభారతి ప్రచురించిన వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం, భగవద్గీత సంక్షిప్త పరిచయం వంటి **చిన్ని పుస్తకాలు** అన్నీ అతి తక్కువ కాలంలోనే చాలా ప్రాచుర్యం పొందాయి. రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా ఈ పై పుస్తకాలను లక్షల సంఖ్యలో ముద్రించి ప్రచారం చెయ్యాలని భావిస్తున్నాము. ఒక్కొక్క పుస్తకం యొక్క ముద్రణకు, పంపిణీకి సగటున రూ. 25/-లు అవుతోంది.

   **"ధర్మో రక్షతి రక్షితః" (ధర్మాన్ని ఆచరిస్తే, ఆ ధర్మమే మనలను రక్షిస్తుంది) అనే వచనాన్ని జ్ఞాపకం చేసుకుంటూ, కనీసం 100 పుస్తకములకు అగు ఖర్చును (రూ॥ 2500/-లు) గాని, లేక అంతకంటే ఎక్కువ సంఖ్యలోగాని ఈ పుస్తకముల ముద్రణకు అగు ఖర్చును విరాళముగా అందించ ప్రార్థన.**

3. **శ్రీ వేదభారతి ప్రచురణల ప్రచారం : "త్వదీయం వస్తు గోవింద! తుభ్యమేవ సమర్పయే ॥"** (హే గోవిందా! నీ వస్తువును నీకే సమర్పిస్తున్నాను.) అను భక్తి భావనతో, ఈ కరపత్రంతో జతపరచిన జాబితాలో సూచించిన శ్రీ వేదభారతి ప్రచురణలను (**పుస్తకాలను, సి.డి.లు, డి.వి.డి.లను**) తీసుకొని, శ్రీ వేదభారతిని ఆదరించి, ఆదుకోవలసిందిగా కోరుచున్నాము.

4. **సేవాకార్యక్రమములు :** విద్యార్థులను, యువతను ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని, విద్యాబోధన వంటి అనేక అంశాలపై సేవాకార్యక్రమములను, విస్తృతమైన ప్రాతిపదికపై వ్యాప్తి చెయ్యాలని శ్రీ వేదభారతి భావిస్తోంది. **అభిరుచి, అనుభవం, ఆసక్తి కలిగి, కొంత సమయాన్ని కేటాయించగలిగే శాస్త్రవేత్తలు, విద్వాంసులు, కార్యకర్తలు కావలసి ఉన్నారు. అభిరుచి కలవారు శ్రీ వేదభారతికి తెలుపగోరిక. ఈ కార్యక్రమాల నిర్వహణ ఖర్చులకు తమవంతు విరాళంగా కనీసం రూ. 500/-లు పంపగోరిక.**

IV. 1. పైన సూచించిన కార్యక్రమాలకు మీ ఆర్థిక సహకారమును డిడిలు/చెక్కులు/ఎమ్.ఓ.ల ద్వారా శ్రీ వేదభారతి చిరునామాకు పంపగలరు.

2. **విరాళాలను ఆన్-లైన్ ద్వారా** పంపించగోరినచో క్రింది బ్యాంకు ఎక్కౌంట్స్‌లో జమచేయగోరిక

   i) మన దేశంలో ఏ ప్రాంతం నుండైనా : State Bank of India (Balkampet Branch)
   A/c.No.10123100659, IFSC Code SBIN0003607

   ii) విదేశాలనుండి పంపించగోరినచో : State Bank of India (AC Guards Branch)
   (భారత ప్రభుత్వ అనుమతి కలదు.) A/c.No. 10009525414, IFSC Code SBIN0008995.

   మీరు విరాళాలను పంపించిన వార్తను శ్రీ వేదభారతికి ఈమెయిల్ ద్వారా తెలుపగలరు.

3. శ్రీ వేదభారతికి అందించు విరాళాలకు ఆదాయపు పన్నులో 80 (జి) మినహాయింపుగలదు.

4. విరాళములందించు దాతలు దీనితోబాటు జతపరచిన **"స్పందన పత్రము"** ను తగు విధముగా నింపి, "శ్రీ వేదభారతి"కి పంపించగోరిక.

**"రక్షంతి పుణ్యాని పురాకృతాని"**
(మనం చేసుకున్న పుణ్యాలే మనలను రక్షిస్తాయి)
అనే భావనతో దాతలు ఈ పవిత్ర కార్యక్రమాలలో ఔదార్యంతో పాల్గొని,
పరమేశ్వరుని అనుగ్రహాన్ని పొందవలసినదిగా అర్థిస్తున్నాము.

ఇట్లు
**"శ్రీ వేదభారతి" ధర్మకర్తలు**


**డా॥ రేమెళ్ళ అవధానులు**
M.Sc., (Nuclear Physics) M.A., Ph.D. (Sanskrit), M.A., Ph.D. (Jyotisha)
Dy. Director (Computers) (Retd.),
NIMS, Hyderabad.
Managing Trustee & Chief Executive,
SHRI VEDA BHARATHI.
Tel : 98494 59316

**శ్రీ హోతా కామేశ్వరరావు**
Director (Finance) (Retd.)
Dept. of Pay & Accounts
Govt. of A.P., Hyderabad.
Tel : 94401 20422

**శ్రీ ఎం. సూర్యప్రకాశ్**
General Manager (Retd.)
NFC, Hyderabad.
Tel : 98493 34277

**శ్రీ ఎస్. నరహరి**
Senior Technical Manager (Retd.)
ECIL., Hyderabad.
Tel : 90108 27913